# ఇండియన్ పాలిటీ

## స్థానిక స్వపరిపాలనా సంస్థలు

**కంటోన్మెంట్ బోర్డ్**

★ **ఇది సైనికదళాల నివాస ప్రాంతాల స్థానిక పాలనా సంస్థ.**

★ **వీటికి ఎన్నికైన సభ్యుల పదవీకాలం అయిదు సంవత్సరాలు.**

★ **నామినేట్ అయిన (ఎక్స్ అఫిషియో) సభ్యులు, సంబంధిత ప్రాంతంలో వారు నివసించినంత కాలం సభ్యులుగా ఉంటారు.**

★ **ఆ ప్రాంత అత్యున్నత స్థాయి మిలటరీ అధికారి అధ్యక్షుడిగా, ఎన్నికైన సభ్యులు ఎన్నుకున్న వ్యక్తి ఉపాధ్యక్షుడిగా ఉంటారు.**

★ **దీని కార్యనిర్వహణాధికారిని రాష్ట్రపతి నియమిస్తారు.**

★ **కంటోన్మెంట్ బోర్డును కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ఇది కేంద్ర నియమ నిబంధనల ప్రకారం నడిచే సంస్థ**

**1.** 'స్థానిక స్వపరిపాలనా సంస్థలు ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికగా పనిచేస్తూ భవిష్యత్ నాయకత్వానికి పాఠశాలలుగా తోడ్పడతాయి' అని వ్యాఖ్యానించింది ఎవరు?

1) మహాత్మా గాంధీ
2) డా. బాబూ రాజేంద్రప్రసాద్
3) డా. బి.ఆర్. అంబేడ్కర్
4) పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ

**2.** భారతదేశంలో మొదటగా రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థను ఎప్పుడు ప్రారంభించారు?

1) 1959 ఆగస్టు 15
2) 1959 అక్టోబరు 2
3) 1950 జనవరి 26
4) 1956 ఏప్రిల్ 1

**3.** కింది కమిటీలను, వాటికి సంబంధించిన అంశాలతో జతపరచండి.

A) బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ (1977) — I) రెండంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ
B) అశోక్ మెహతా కమిటీ (1965) — II) గ్రామీణాభివృద్ధి, పేదరిక నిర్మూలన
C) కె. సంతానం కమిటీ — III) మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ
D) జి.వి.కె. రావు కమిటీ — IV) పంచాయతీరాజ్ ఎన్నికలు

1) A-I, B-III, C-II, D-IV
2) A-II, B-I, C-IV, D-III
3) A-IV, B-II, C-III, D-I
4) A-III, B-I, C-IV, D-II

**4.** పంచాయతీరాజ్ సంస్థలకు చట్టబద్ధత కల్పించే 73వ రాజ్యాంగ సవరణ చట్టం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?

1) 1993 ఏప్రిల్ 24
2) 1992 మార్చి 30
3) 1993 అక్టోబరు 2
4) 1992 నవంబరు 1

**5.** గ్రామ పంచాయతీల పదవీకాలం (5 సంవత్సరాలు) ముగియక ముందే రద్దయితే, వాటికి ఎన్ని నెలల్లోపు ఎన్నికలు నిర్వహించాలి?

1) 2
2) 4
3) 5
4) 6

**6.** 73వ రాజ్యాంగ సవరణ చట్టం వర్తించని రాష్ట్రాలు?

1) జమ్మూ - కశ్మీర్, నాగాలాండ్
2) గోవా, అరుణాచల్ ప్రదేశ్
3) మిజోరాం, మేఘాలయ
4) 1, 3

**7.** పంచాయతీరాజ్ చట్టం ప్రకారం సంవత్సరానికి కనీసం రెండుసార్లు గ్రామసభ నిర్వహించకపోతే ఏం జరుగుతుంది?

1) పంచాయతీ పాలకమండలి రద్దవుతుంది.
2) పంచాయతీ కార్యదర్శి సస్పెండ్ అవుతాడు.
3) సర్పంచ్ తన పదవిని కోల్పోతాడు, తిరిగి ఏడాదిపాటు ఎన్నికకు అనర్హుడవుతాడు.
4) గ్రామసభ కొత్త పాలకవర్గాన్ని ఎన్నుకుంటుంది.

**8.** గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు/ సర్పంచ్‌గా పోటీ చేయడానికి కావాల్సిన కనీస వయసెంత?

1) 18 2) 21 3) 25 4) 30

**9.** గ్రామ పంచాయతీ వ్యవస్థకు సంబంధించిన ఆర్టికల్స్‌ను, సంబంధిత వివరణలతో జతపరచండి.

A) ఆర్టికల్ 243 - A I) ఎన్నిక వ్యవహారాలపై న్యాయస్థానాల జోక్యం నిషేధం

B) ఆర్టికల్ 243 - F II) పంచాయతీల ఎన్నికలు

C) ఆర్టికల్ 243 - K III) సభ్యత్వానికి అర్హతలు

D) ఆర్టికల్ 243 - O IV) గ్రామసభ

1) A-I, B-II, C-IV, D-III 2) A-II, B-I, C-III, D-IV

3) A-IV, B-III, C-II, D-I 4) A-III, B-IV, C-I, D-II

**10.** 'హల్కా పంచాయతీలు' ఏ రాష్ట్రానికి చెందినవి?

1) గోవా 2) సిక్కిం 3) జమ్మూ - కశ్మీర్ 4) తమిళనాడు

**11.** స్థానిక స్వపరిపాలనా సంస్థలను ఏర్పాటుచేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించిన ఆర్టికల్ ఏది?

1) 38 2) 39 3) 40 4) 41

**12.** కిందివాటిలో దేన్ని మనదేశంలో స్థానిక స్వపరిపాలనకు మాగ్నాకార్టా లాంటిదిగా పేర్కొంటారు?

1) లార్డ్ మేయో తీర్మానం 2) లార్డ్ రిప్పన్ తీర్మానం

3) రాయల్ కమిషన్ నివేదిక 4) రెగ్యులేటింగ్ చట్టం

**13.** స్థానిక సంస్థల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు సమర్థంగా పనిచేయనప్పుడు మధ్యలోనే వారిని తొలగించి, రీకాల్ చేసే పద్ధతిని ప్రవేశపెట్టాలని సూచించింది ఎవరు?

1) మహాత్మా గాంధీ 2) సర్దార్ వల్లభాయ్ పటేల్

3) బి.ఎన్. రావు 4) భోగరాజు పట్టాభి సీతారామయ్య

**14.** కిందివాటిలో గ్రామ పంచాయతీ, గ్రామసభ గురించి సరైన వాటిని గుర్తించండి.

A) ఇది గ్రామపంచాయతీకి శాసనశాఖగా పనిచేస్తుంది.

B) దీనిలో గ్రామంలోని ఓటర్లందరూ సభ్యులుగా ఉంటారు.

C) పంచాయతీ గ్రామసభకు సమష్టిగా బాధ్యత వహిస్తుంది.

D) గ్రామసభ సమావేశాన్ని ఏటా నాలుగు సార్లు తప్పనిసరిగా నిర్వహించాలి.

1) A, B, C సరైనవి 2) B, C, D సరైనవి

3) C, D, A సరైనవి 4) పైవన్నీ

**15.** కిందివాటిని జతపరచండి.

A) చార్లెస్ మెట్‌కాఫ్ I) స్థానిక స్వపరిపాలనా సంస్థలు - లిటిల్ రిపబ్లిక్స్

B) లార్డ్ రిప్పన్ II) స్థానిక స్వపరిపాలనా సంస్థల పితామహుడు

C) చార్లెస్ హాబ్‌హౌజ్ III) రాయల్ కమిషన్

D) వి.టి. కృష్ణమాచారి IV) సామాజిక అభివృద్ధి పథకం

1) A-IV, B-III, C-II, D-I 2) A-I, B-II, C-III, D-IV

3) A-IV, B-II, C-III, D-I 4) A-I, B-III, C-II, D-IV

**16.** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?

1) జనవరి 12 2) అక్టోబరు 2 3) ఏప్రిల్ 1 4) ఏప్రిల్ 24

**17.** కేంద్రం ఏర్పాటు చేసి, కేంద్ర నియమ నిబంధనలకు అనుగుణంగా కొనసాగే సంస్థ ఏది?

1) నోటిఫైడ్ ఏరియా కమిటీ
2) పట్టణ ప్రాంత కమిటీ
3) కంటోన్మెంట్ బోర్డు
4) మహానగర కార్పొరేషన్

**18.** భారత పార్లమెంట్ చేసిన 'PESA చట్టం - 1996' కిందివాటిలో దేనికి సంబంధించింది?

1) స్థానిక సంస్థల్లో స్త్రీలకు రిజర్వేషన్
2) స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు కనీస విద్యార్హతలు
3) షెడ్యూల్డ్ ప్రాంతాల్లో స్థానిక సంస్థల ఏర్పాటు
4) జమ్మూ - కశ్మీర్‌లో స్థానిక సంస్థల ఏర్పాటు

**19.** 11వ షెడ్యూల్ ప్రకారం కిందివాటిలో పంచాయతీరాజ్ వ్యవస్థలు నిర్వహించాల్సిన విధుల్లో లేనిది?

1) గ్రంథాలయాలు
2) ప్రజాపంపిణీ వ్యవస్థ
3) కుటుంబ సంక్షేమం
4) అగ్నిమాపక సేవలు

**20.** స్థానిక సంస్థల ఖర్చుల ఖాతాలను ఆడిట్ చేసేటప్పుడు ఎవరు కీలకపాత్ర పోషిస్తారు?

1) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్)
2) రాష్ట్ర అకౌంటెంట్ జనరల్
3) స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్
4) నాబార్డ్

**21.** కిందివాటిలో ఏది సత్యం?

A) బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచనల ప్రకారం పంచాయతీరాజ్ వ్యవస్థను మొదట రాజస్థాన్‌లో, తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేశారు.

B) అశోక్ మెహతా కమిటీ సూచనల ప్రకారం మండల వ్యవస్థను ఏర్పాటు చేసిన మొదటి రాష్ట్రం కర్ణాటక, రెండోది ఆంధ్రప్రదేశ్.

1) A మాత్రమే
2) B మాత్రమే
3) రెండూ సత్యాలే
4) రెండూ అసత్యాలే

**22.** కింది రాష్ట్రాలను, వాటి స్థానిక సంస్థల నిర్వహణా ప్రత్యేకతలతో జతపరచండి.

A) పశ్చిమ్ బంగ — I) స్థానిక సంస్థల ప్రతినిధుల రీకాల్ పద్ధతి
B) గుజరాత్ — II) స్థానిక సంస్థల ప్రతినిధులకు విద్యార్హతలు
C) హరియాణా — III) స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు వేయడం తప్పనిసరి
D) మధ్యప్రదేశ్ — IV) నాలుగంచెల పంచాయతీరాజ్ సంస్థలు

1) A-IV, B-II, C-III, D-I
2) A-I, B-II, C-III, D-IV
3) A-IV, B-III, C-II, D-I
4) A-I, B-III, C-II, D-IV

**23.** ఏ సంవత్సరం తర్వాత ఇద్దరికంటే ఎక్కువ సంతానం కలిగి ఉంటే, స్థానిక సంస్థల్లో పోటీ చేయడానికి అనర్హులవుతారు?

1) 1992
2) 1993
3) 1994
4) 1995

**24.** చిన్న పట్టణ ప్రాంతంలోని పరిమిత పాలనా బాధ్యతలను నిర్వహించడానికి ఏర్పాటుచేసినవి ఏవి?

1) టౌన్‌షిప్‌లు
2) టౌన్ ఏరియా కమిటీలు
3) మున్సిపాలిటీలు
4) ప్రత్యేక ప్రయోజన ఏజెన్సీలు

**25.** పట్టణ, నగరపాలక సంస్థలు, పంచాయతీరాజ్ సంస్థలను స్థానిక సంస్థలుగానే పరిగణించాలే తప్ప వాటిని ప్రభుత్వంగా పరిగణించరాదని సుప్రీంకోర్టు ఏ వ్యాజ్యంలో తీర్పునిచ్చింది?

1) అబ్దుల్ లతీఫ్ Vs పాలక్కాడ్ మున్సిపాలిటీ
2) మహ్మద్ కలాం Vs స్టేట్ ఆఫ్ రాజస్థాన్
3) మహ్మద్ షరీఫ్ Vs స్టేట్ ఆఫ్ హరియాణా
4) కిషన్‌సింగ్ థోమర్ Vs స్టేట్ ఆఫ్ ఉత్తర్ ప్రదేశ్

**26.** 'స్థానిక స్వపరిపాలన' అనే అంశం ఏ జాబితాలో ఉంది?

1) కేంద్ర జాబితా
2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా
4) అవశిష్టాధికారాల జాబితా

**27.** కిందివాటిని సంబంధిత సంవత్సరాలతో జతపరచండి.

A) కంటోన్మెంట్ చట్టం — I) 1953
B) స్థానిక ప్రభుత్వ కేంద్ర మండలి — II) 1952
C) జాతీయ విస్తరణ సేవా పథకం — III) 2006
D) సామాజిక అభివృద్ధి పథకం — IV) 1954

1) A-1 B-2 C-3 D-4
2) A-4 B-3 C-1 D-2
3) A-3 B-1 C-4 D-2
4) A-3 B-4 C-1 D-2

**28.** కిందివాటిలో పన్నులు విధించే అధికారం దేనికి లేదు?

1) గ్రామ పంచాయతీ
2) మండల పరిషత్
3) నగరపాలక సంస్థ
4) మున్సిపాలిటీ

**29.** కిందివాటిలో స్థానిక సంస్థలకు రాజ్యాంగ హోదా కల్పించాలని సిఫారసు చేసిన కమిటీ ఏది?

1) సీహెచ్. హనుమంతరావు కమిటీ
2) దంత్‌వాలా కమిటీ
3) పి.కె. తుంగన్ కమిటీ
4) జి.వి.కె. రావు కమిటీ

**30.** కిందివాటిలో నోటిఫైడ్ ఏరియా కమిటీకి సంబంధించి తప్పుగా పేర్కొన్నది ఏది?

1) వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో వీటిని ఏర్పాటు చేస్తారు.
2) వీటిని రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ ద్వారా ప్రకటిస్తుంది.
3) దీని చైర్మన్‌తోసహా సభ్యులందరినీ రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేస్తుంది.
4) వీటి పరిపాలన కేంద్ర ప్రభుత్వ నియమ, నిబంధనల ప్రకారం జరుగుతుంది.

**31.** పంచాయతీరాజ్ సంస్థల ఏర్పాటు గురించి రాజ్యాంగంలో ఎక్కడ పేర్కొన్నారు?

1) ప్రాథమిక హక్కులు
2) కేంద్ర - రాష్ట్ర పాలనా సంబంధాలు
3) ఆదేశిక సూత్రాలు
4) రాజ్యాంగంలో పేర్కొనలేదు

**32.** కిందివాటిలో సరైనవాటిని గుర్తించండి.

A) స్థానిక సంస్థల ప్రతినిధులను ఎన్నుకునే పద్ధతి చోళుల కాలంలో అమల్లో ఉంది.
B) షెడ్యూల్ 11 ద్వారా పంచాయతీరాజ్ సంస్థలకు 29 అంశాలపై, షెడ్యూల్ 12 ద్వారా పట్టణ నగరపాలక సంస్థలకు 18 అంశాలపై అధికారాల బదిలీ.
C) సామాజిక అభివృద్ధి పథకానికి అమెరికాలోని ఫోర్డ్ ఫౌండేషన్ సాయం అందించింది.
D) పంచాయతీ సర్పంచ్‌కు కాస్టింగ్ ఓటు అధికారం లేదు.

1) A, C, D
2) B, C, D
3) C, D
4) పైవన్నీ

**33.** కేంద్ర స్థాయిలో కంటోన్మెంట్ బోర్డు కార్యకలాపాలను నిర్వహించే మంత్రిత్వ శాఖ ఏది?

1) పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ
2) పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ
3) రక్షణ మంత్రిత్వశాఖ
4) హోం మంత్రిత్వశాఖ

**34.** స్థానిక సంస్థలకు సంబంధించిన ముఖ్యాంశాలను, సంబంధిత సంవత్సరాలతో జతపరచండి.

| | |
|---|---|
| A) స్థానిక సంస్థలకు అభివృద్ధిపై లార్డ్ మేయో తీర్మానం | I) 1687 |
| B) స్థానిక సంస్థల అభివృద్ధిపై లార్డ్ రిప్పన్ తీర్మానం | II) 1870 |
| C) మొదటి నగరపాలక సంస్థ చెన్నైలో ఏర్పాటు | III) 1907 |
| D) రాయల్ కమిషన్ | IV) 1882 |

1) A-I, B-III, C-IV, D-II
2) A-II, B-IV, C-I, D-III
3) A-III, B-I, C-II, D-IV
4) A-IV, B-II, C-III, D-I

**35.** పట్టణ స్థానిక సంస్థలకు రాజ్యాంగ హోదా కల్పించే 74 వ రాజ్యాంగ సవరణ చట్టం (1992) కు సంబంధించి సరైనవాటిని గుర్తించండి.

1) 1993 జూన్ 1 నుంచి అమల్లోకి వచ్చింది.

2) దీని ద్వారా రాజ్యాంగానికి పార్ట్ 9A విభాగాన్ని, 12వ షెడ్యూల్‌ను చేర్చారు.

3) ఇది 'ది మున్సిపాలిటీస్' పేరుతో ఆర్టికల్ 243 P నుంచి 243 Z వరకు ఉంది.

4) పైవన్నీ

**జవాబులు**

**1-4; 2-2; 3-4; 4-1; 5-4; 6-4; 7-3; 8-2; 9-3; 10-3; 11-3; 12-2; 13-1; 14-4; 15-2; 16-4; 17-3; 18-3; 19-4; 20-2; 21-3; 22-3; 23-4; 24-2; 25-1; 26-2; 27-4; 28-2; 29-3; 30-4; 31-3; 32-4; 33-3; 34-2; 35-4.**

రచయిత : **తాళాబత్తుల రామకృష్ణ**

www.eenadupratibha.net